Coromandel International Limited
Corporate Office: Olympia Terraces,
15B SP, SIDCO Industrial Estate, Guindy,
Chennai – 600 032, Tamilnadu, India.
CIN: L24120TG1961PLC000892
Tel: 91-44-42525300
E-mail: mail@coromandel.murugappa.com
Website: www.coromandel.biz

Ref. No: 2024-25/031 May 11, 2024

National Stock Exchange of India Limited
Exchange Plaza, 5th Floor,
Bandra-Kurla Complex,
Bandra (E), Mumbai 400 051
Symbol: COROMANDEL

BSE Limited,
Phiroze Jeejeebhoy Towers,
Dalal Street,
Mumbai 400 001.
Scrip Code: 506395

Dear Sir/Madam,

Sub : Intimation under Regulation 47 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 - Newspaper advertisement - Notice of Postal Ballot & E-Voting.
Ref : Our letter Ref. No: 2024-25/030 dated May 10, 2024

Pursuant to Regulation 47 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, please find enclosed copies of the advertisement pertaining to Notice of Postal Ballot & e-Voting as published in the newspapers viz., Business Line (English) and Andhra Prabha (Telugu) on May 11, 2024.

The abovementioned advertisements are also uploaded on and can be accessed from the Company's website at https://coromandel.biz/

Kindly take the above submission on record.

Thanking you,

Yours sincerely,
For **Coromandel International Limited**

B. SHANMUGA SUNDARAM
Digitally signed by B. SHANMUGASUNDARAM
Date: 2024.05.11 13:29:05 +05'30'

B. Shanmugasundaram
Company Secretary & Compliance Officer

Encl. a/a:

కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ

•ఈడీకి నోటీసులు జారీ

•తదుపరి విచారణ మే 24కి వాయిదా

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: ఢిల్లీ మద్యం పాలసీ అక్రమాల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు చేస్తున్న మనీలాండరింగ్ కేసులో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ మే 24కు వాయిదా పడింది. శుక్రవారం ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన జస్టిస్ స్వర్ణకాంత శర్మ, ప్రతివాదులుగా ఉన్న ఈడీకి నోటీసులు జారీ చేశారు. కవితకు బెయిల్ ఇవ్వొద్దని కోర్టులో తమ వాదనలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు. ఈ కేసులో మార్చి 15న హైదరాబాద్‌లో కవితను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తొలుత తన చిన్న కుమారుడికి బోర్డు పరీక్షల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించగా, అక్కడ నిరాశే ఎదురైంది. అనంతరం దాఖలు చేసిన సాధారణ బెయిల్ పిటిషన్‌ను కూడా ట్రయల్ కోర్టు తోసిపుచ్చింది. దీంతో ఆ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. మనీలాండరింగ్ కేసులో తనకు వ్యతిరేకంగా ఆధారాలు లేకపోయినప్పటికీ దర్యాప్తు సంస్థ అరెస్టు చేసిందని కవిత తన పిటిషన్‌లో ఆరోపించారు. కేసు నిజానిజాలు పరిశీలించి తనకు అనుకూలంగా ఉత్తర్వులు ఇవ్వాలంటూ 1,149 పేజీల సుదీర్ఘ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై త్వరిత గతిన విచారణ జరపాలంటూ అభ్యర్థించడంతో ఢిల్లీ హైకోర్టు శుక్రవారం నాటి సప్లిమెంటరీ జాబితాలో కేసును చేర్చింది. శుక్రవారం నాటి విచారణలో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసి తదుపరి విచారణను మే 24కు వాయిదా వేసింది.

బీఆర్ఎస్ నేత క్రిశాంక్‌కు కండిషన్ బెయిల్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ క్రిశాంక్‌కు శుక్రవారం నాంపల్లి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. క్రిశాంక్ చంచల్ గూడ జైలు నుంచి విడుదలైన తర్వాత నాంపల్లి కోర్టుకు హాజరుకావాలని, ప్రతి సోమవారం పోలీసుల ముందు హాజరుకావాలని నాంపల్లి కోర్టు ఆదేశించింది. ఉస్మానియా యూనివర్సిటీలో కరెంట్, నీటి కటకట ఉందని ఈ కారణంగానే హాస్టళ్ళు మూసి వేస్తున్నారని బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారంపై ఓయూ చీఫ్ వార్డెన్ ఫిర్యాదు మేరకు క్రిశాంక్‌పై కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఈనేపథ్యంలో షరతులతో బెయిల్ మంజూరు చేయాలని, నిందితు డికి ఐపీసీ సెక్షన్ 468 వర్తించదని క్రిశాంక్ తరపు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. అలాగే ఎలాంటి ఫోర్జరీ జరుగనందున ఐపీసీ సెక్షన్ 468ను పెట్టారని తెలిపారు. ఇటీవల అమిత్‌షా మార్ఫింగ్ వీడియో కేసులో కాంగ్రెస్ సోషల్‌మీడియా ప్రతినిధులపై నమోదైంది, వారిని అరెస్టు చేయరాదని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని, ఉత్తర్వు లు ఈ కేసుకు కూడా వర్తిస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా లోక్‌సభ ఎన్నికల ప్రచారం కీలకదశలో ఉన్న తరుణంలో బీఆర్ఎస్ సోషల్ మీడియాకు వెన్నెముకగా ఉన్న క్రిశాంక్ సేవలు ముఖ్యమని, బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు. దీంతో నాంపల్లి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

ప్రధాని మోడీపై చర్యలు తీసుకోండి

•ఈసీకి కాంగ్రెస్ నేత నిరంజన్ ఫిర్యాదు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఎన్నికల కమిషన్ ఉల్లంఘిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌కు టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు, ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్ జి నిరంజన్ ఫిర్యాదు చేశారు. శుక్రవారం నారాయణపేటలో జరిగిన బహిరంగ సభకు హాజరైన మోడీ చిన్నారులతో ముచ్చటించారని, ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులను ప్రజలపై ప్రేమ లేదని, హిందువులంటే ద్వేషం ఉందని విమర్శించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేగాక మోడీ ఎన్నికల ఉల్లంఘనలకు సంబంధించి చేస్తున్న ఫిర్యాదులపై స్పందించాలని కూడా నిరంజన్ ఫిర్యాదు చేశారు.

ఎంపీ నవనీత్ కౌర్‌పై కేసు నమోదు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎంపీ, బీజేపీ స్టార్ క్యాంపెయినర్, సినీనటి నవనీత్ కౌర్‌పై కేసు నమోదయింది. ఎలక్షన్ కమిషన్ ఫ్లయింగ్ స్క్వాడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. షాద్‌నగర్ పట్టణంలో ఇటీవల జరిగిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిని డీకే అరుణకు మద్దతుగా రోడ్ షో నిర్వహించిన నవనీత్ కౌర్ ప్రసంగంలో అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నాయని ఎలక్షన్ కమిషన్ గుర్తించింది. కాంగ్రెస్ పార్టీ ఓటేస్తే పాకిస్తాన్‌కు ఓటేసినట్టేనని మాట్లాడిన వ్యాఖ్యలపై ఫ్లయింగ్ స్క్వాడ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఎన్నికల నిబంధనల ప్రకారం షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఆయా సెక్షన్ల కింద రోడ్ షో అనుమతి తీసుకున్న బాధ్యులతోపాటు వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఎంపీ నవనీత్ కౌర్‌పై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

చంపినా భయపడను: అసదుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తాను చావుకు భయపడనని, బీజేపీ కక్ష సాధింపు కోసం తనను చంపినా భయపడనని ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. హైదరాబాద్ పరిధిలో శుక్రవారం ప్రచార కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. చావు అందరికి వస్తోందని, అది అల్లాహ్ దయపై ఆధారపడి ఉంటుందన్నారు. మహారాష్ట్ర ఎంపీ నవనీత్ కౌర్ రాణా చేసిన వ్యాఖ్యలను పరోక్షంగా ఆయన ప్రస్తావిస్తూ, తాను చావుకు భయపడే వ్యక్తిని కానన్నారు. తనపై రెండు, మూడుసార్లు దాడులు జరిగాయని ఈ సందర్భంగా ఒవైసీ గుర్తు చేశారు.

ముగ్గురు పోస్టల్ అధికారులపై సీబీఐ కేసు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: పోస్టల్ హెడ్‌క్వార్టర్స్‌లో లంచం తీసుకు న్నారన్న ఆరోపణలపై ముగ్గురు పోస్టల్ అధికారులపై సీబీఐ కేసు నమోదు చేసింది. అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్, మరో రెండు మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టుల నియామకాల విషయంలో నవరు అధికారులు లంచం తీసుకున్నట్టు సీబీఐ అధికారులకు ఫిర్యాదు అందింది. దీంతో కేసు నమోదు చేసిన సీబీఐ అధికారులు 10మంది కంటింజెంట్ లేబర్‌ను ఎంటీఎస్‌గా నియామకాలు జరిపిన అంశంపై విచారణ చేపట్టారు. ఈక్రమంలో ఇద్దరు కంటింజెంట్ లేబర్ నుంచి రూ. 25 లక్షలు లంచం తీసుకున్నట్టుగాను అధికారులపై సీబీఐ అభియోగాలు మోపింది. 2022 జూలై 16న రూ.2 లక్షలు, అదే ఏడాది జూలై 26న రూ.1 లక్షఇచ్చినట్లు ఫిర్యాదులోపేర్కొన్నారు. దీంతో హైదరాబాద్‌లోని మూడు ప్రాంతాలలో సీబీఐ అధికారులు ఏకకాలంలో సోదాలు చేపట్టి కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల నుంచి లభ్యమైన పత్రాలపై దర్యాప్తు వేగవంతం చేసినట్లు సీబీఐ అధికారులు వివరించారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం

•సైనిక వ్యవస్థలో అభద్రతాభావం •మళ్ళీ మోడీ వస్తే... భారత్ మరో పాకిస్తాన్

•మోడీ నియంతలను మించిన నియంత •పెండింగ్ ప్రాజెక్టులను ఐదేళ్లలో పూర్తి చేస్తాం

•అర్థిక వ్యవస్థను చక్కదిద్ది ప్రజల కొనుగోలు శక్తి పెంచేందుకు పటిష్టమైన వ్యూహం

•మీట్ ది ప్రెస్‌లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థల్ని ధ్వంసం అయ్యాయని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కూడా అణచివేసే ఫాసిస్టు ధోరణిలో 10ఏళ్ల పాలన కొనసాగించారని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి కేంద్రమైన పార్లమెంట్ లో బిల్లుపై చర్చలు లేకుండా ఏకపక్షంగా ఆమోదిస్తూ వ్యతిరేకించిన ప్రతిపక్షాలను సభనుంచి బహిష్కరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చరిత్రలో మోడీ ముందువరుసలో ఉంటారని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి స్థాయి నాయకులను సైతం ఎలాంటి ముందస్తు విచారణ లేకుండా అరెస్టు చేయించి జైళ్లలో పెడుతూ దేశ సార్వభౌమ అధికారాన్ని సైతం మోడీ దిక్కరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈడీ, ఐటీ, సీబీఐ లాంటి స్వాతంత్ర సంస్థలను తన ఆధీనంలోకి తీసుకుని దేశంలో అరాచక పాలన కొనసాగిస్తున్న మోడీ ఆరాచకత్వానికి చరమ గీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. మోడీ మరోసారి అధికారంలోకి వస్తే భారతదేశంలో ఒకప్పుడు ప్రజాస్వామ్యం ఉండేదని చరిత్ర పుస్తకాల్లో చదువుకునే ప్రమాదం ఉందన్నారు. మోడీకి గాంధీ కుటుంబీకులంటే భయం పట్టుకుందన్నారు. రాజీవ్‌గాంధీ హత్య అనంతరం ఎన్ని అవకాశాలు వచ్చిన పదవుల్లో కొనసాగక ప్రజాస్వామ్య పరిరక్షణకోసం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రజల పక్షంలో పోరాడుతున్నారని ఆయన గుర్తు చేశారు.

అభద్రతా భావంలో సైనిక వ్యవస్థ

శుక్రవారం తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో ప్రధాని మోడీ విధానాలను రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తూర్పారా పట్టారు. దేశరక్షణలో కీలకంగా ఉన్న సైనిక వ్యవస్థను కూడా మోడీ నిర్లక్ష్యం చేయడంతో సరిహద్దుల్లో చైనా చొచ్చుకుని వచ్చిందని విచారం వ్యక్తం చేశారు. అగ్ని వీర్ దేశభద్రతకు సరైన విధానం కాదని అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. తాను సైనికుడిగా, క్యాప్టెన్ గా, రాష్ట్ర పతి భద్రతాధికారిగా, ఎంఎల్, ఎంపీ, మంత్రి పదవులునిర్వహించిన అనుభవంతో చెప్తున్నా మోడీ పాలనలో దేశంలోని సైనిక వ్యవస్థ అభద్రతా భావంలో ఉందని ఆందోళన తనలో ఉందన్నారు. పార్లమెంట్ లో విపక్షాలు మాట్లాడితే వెంటనే సస్పెండ్ చేయించడం మోడీ విధానమన్నారు. ఆధారాలు, చార్జీషీట్, విచారణ లేకుండానే విపక్షనేతలను జైల్లో పెట్టిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి స్థాయి నాయకులనే మోడీ జైల్లో పెట్టిస్తున్నప్పుడు ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలనే కాకుండా మీడియా సంస్థలను మోడీ ప్రభుత్వం బెదిరిస్తుం న్నారు. సాక్ష్యాత్తు సుప్రీంకోర్టు న్యాయ మూర్తులు మీడియా సమావేశంలో తమబాధలను చెప్పుకునే పరిస్థితి వచ్చిందని విచారం వ్యక్తం చేశారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు.

మోడీ పాలనలో భారత్ మరో పాకిస్తాన్ అవుతోంది

దేశఆర్థికవ్యవస్థ ఛిన్నాభిన్నం అయిందని ఉత్తమ్‌కుమార్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. 70 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో ఎప్పుడూ లేనంత నిరుద్యోగ సమస్య ఉందని విచారం వ్యక్తం చేశారు. నిరుద్యోగసూచికలు 40 శాతం ఎగబాకిందని విచారం వ్యక్తం చేశారు. మరోసారి మోడీ ప్రధాన మంత్రి అయితే భారతదేశం మరోపాకిస్తాన్, రష్యా, నార్త్ కొరియా అవుతోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నల్లచట్టాలపై రైతులు ఆందోళనలు చేసి 700 మంది ప్రాణత్యాగాలుచేస్తే కానీ చట్టాలనుతాత్కాలికంగా మోడీ రద్దుచేశారని చెప్పారు. దేశంలో కాషాయ పార్టీ పాలన మొదలయ్యాక చైనాలాంటి దేశాలు కొం తమేరకు భారతభూభాగాన్ని ఆక్రమించాయని ఆరోపించారు.

రూ.38 వేల కోట్ల ప్రభుత్వ నిధులతో పనులు ప్రారంభించిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కాదని లక్షకోట్ల అవినీతితో కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారని విచారం వ్యక్తం చేశారు. విజిలెన్స్‌కు కొత్త డైరెక్టర్ నియామకం కాగానే తిరిగి దర్యాప్తు ప్రారంభించి ఎంతటి వారైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సాగునీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో అవినీతికి పాల్పడి రాష్ట్ర సంపదనుదోచుకున్న వారిని నుంచి సంపదను కక్కిస్తామన్నారు. లోక్ సభ ఎన్నికల అనంతరం బీజేపీ పార్టీ మసుగాక ఉండదన్నారు.

రాష్ట్రంలో సంపద పెంచుతాం

రైతులు పండించిన ప్రతిధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కేసీఆర్ పాలనలో ఆర్థిక వ్యవస్థ దిగజారిపోయిందన్నారు. ఆర్థికవనరులను పెంచేందుకు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, పొంగులేటిశ్రీనివాస్‌రెడ్డి తాను మంత్రి వర్గ ఉపసంఘంగా ఏర్పడ్డామని ఉత్తమ్ కుమార్ తెలిపారు. ఆర్థిక వ్యవస్థ చక్కదిద్ది గ్యారెంటీలను పటిష్టంగా అమలు చేయడంతోపాటు ప్రజలకొనుగోలుశక్తి పెంచనున్నట్లు తెలిపారు. నీటి పారుదల రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.

సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత

నేషనల్ డ్యామ్‌సేఫ్టీ అథారిటీ ఇచ్చిన మధ్యంతర నివేదిక మేరకే పనులు కొనసాగుతాయని ఆంధ్రప్రభ అడిగిన ప్రశ్నకు భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. మేడిగడ్డపై ఎన్‌డీఎస్ఏ మధ్యంతర నివేదికలో చెప్పినట్లు ఉనరుద్దరణకు అవకాశం లేకుంటే 7వ బ్లాక్ కూల్చివేతపై ఆలోచిస్తామని చెప్పారు. అయితే వర్షాకాలం సమీపంలో ఉండటంతో ప్రాజెక్టు గేట్లు అన్ని ఎత్తి నీటి ప్రవాహాన్ని దిగువకు పంపుతూ పనులు కొనసాగిస్తామన్నారు. అలాగే కృష్ణా పరివాహక ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు తో పాటు ఇతర ప్రాజెక్టులను ఐదేళ్లలో నిర్మించి సాగు భూములకు నీరు అందించనున్నట్లు చెప్పారు. వీటితో పాటు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేపట్టిన ప్రాజక్టులను కూడా ఐదేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

పేలిన తూటా

•చత్తీస్‌గఢ్‌లో 12 మంది మావోలు మృతి

•మృతుల సంఖ్య పెరిగే అవకాశం

•భారీగా మారణాయుధాలు స్వాధీనం

•కొనసాగుతున్న పోలీసుల కూంబింగ్

చర్ల, ప్రభన్యూస్: చత్తీస్‌గఢ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా, గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పీడియా అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. శుక్రవారం ఉదయం పీడియా అటవీప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడ్డారు. మావోయిస్టులు కాల్పులు జరపడంతో పోలీసులు ఎదురుకాల్పులు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటివరకు ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలు గుర్తించారు.

ఇంకా మృత దేహాల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్టు సమాచారం. మృత దేహాలతో పాటు సంఘటనా స్థలంలో భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ సంఘటనలో వందమంది మావోయిస్టులు పాల్గొన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. కాల్పులు జరుగుతుండగానే కొంతమంది మావోయిస్టులు పారిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. దీంతో బీజాపూర్, దంతేవాడ, సుక్మా జిల్లా ఎస్పీల పర్యవేక్షణలో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ ఉధృతం చేశాయి. ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. ఎన్‌కౌంటర్ ఘటనను పోలీసులు ఇంకా ధ్రువీకరించలేదు. ఏప్రిల్ 16న కాంకేర్ జిల్లా చోటుభేటీయా పోలీస్‌స్టేషన్ పరిధి బినాగూడ, కరోనార్ మధ్య అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 29 మంది మావోయిస్టులు మృతి చెందిన సంఘటన విదితమే. ఏప్రిల్ 30న నారాయణపూర్ జిల్లా, కాంకేర్ సరిహద్దులోని అబూజ్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోవడం మావోయిస్టు పార్టీకి తీరని లోటుగా భావించవచ్చు.

ఆ సంఘటనలు మరవకముందే శుక్రవారం నాడు జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతి చెందడంతో మావోయిస్టుల శిబిరంలో నైరాశ్యం నెలకొన్నట్లు తెలుస్తోంది. పక్షం రోజుల వ్యవధిలో జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లలో రివార్డులు కలిగిన మావోయిస్టులు మృతిచెందడం, కీలకమైన నాయకులు సైతం మరణించడంతో మావోయిస్టులు ఆందోళనకు గురవుతున్నట్లు సమాచారం. దండకారణ్యంలో వరుస తుపాకుల మోతతో ఆదివాసీ గ్రామాలలో నివసించే గిరిజనులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నట్లు తెలిసింది.

ఎస్ఎస్‌సీ, ఇంటర్‌లో...

ఉత్తమ ఫలితాలు సాధించిన మైనార్టీ గురుకుల విద్యార్థులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకులాల్లో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి, ఉత్తమ ఫలితాలు సాధిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా 89 పాఠశాలలు, 26 జూనియర్ కళాశాలల్లో 100శాతం ఫలితాలు సాధించారని రాష్ట్ర మైనారిటీ గురుకులాల కార్యదర్శి ఆయేషా మసరత్ ఖానం తెలిపారు. 6 పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు 10/10 సీజీపీఏ సాధించారు. ఇందులో బాలికలు మరింత ప్రతిభను కనబరచారన్నారు. కోదాడ్, అందోల్, బాలకొండ, సిరిసిల్లలో బాలికలదే పైచేయి ఉందని వెల్లడించారు. ఇంటర్మీడియట్‌లో ఎంపీసీకి చెందిన ఏ.రవికాంత్ 989 మార్కులను పాధించి టాపర్‌గా నిలిచారు. హైదరాబాద్ యాఖుత్‌పురాకు చెందిన సయ్యదా హాఫీలా 991, ఖమ్మంకు చెందిన యశస్వినీ 985, అచ్చంపేట్‌కు చెందిన కె.శ్రీధర్ 977, ఆలంపూర్‌కు చెందిన అఫ్షా 953 మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. ఇంటర్ వొకేషనల్‌లో మరో 11 మంది విద్యార్థులు 959-985 మధ్య మార్కులు సాధించారు. అలాగే జేఈఈ మెయిన్స్‌లో 99శాతం సాధించిన వారిలో 104 మందివిద్యార్థులు ఉన్నారు.

నేడు రాష్ట్రానికి అమిత్ షా

•వికారాబాద్, వనపర్తిలో ఎన్నికల ప్రచారం

హై దరాబాద్, ఆంధ్రప్రభ: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మరోసారి తెలంగాణకు బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రానున్నారు. శనివారం ఉదయం 9 గంటలకు చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం వికారాబాద్‌లో జరిగే బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తారు అనంతరం 11 గంటలకు నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం వనపర్తి లో బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అదే సమయంలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కూడా శనివారం తెలంగాణలో పర్యటించనున్నారు.

హవాలా మనీ పేరిట చీటింగ్... ఇద్దరు అరెస్ట్

•ఓరుగల్లులో వెలుగుచూసిన నయా మోసం •వ్యాపారికి రూ. 5 కోట్ల టోకరా

•షకీల్, దావూద్ ఇబ్రహీం పేర్లతో బెదిరింపులు •క్రిప్టో కరెన్సీ, బిట్ కాయిన్స్ పేరుతో మోసం •కేటుగాళ్ల బాగోతాన్ని బట్టబయలు చేసిన పోలీసులు

వరంగల్ క్రైమ్, ప్రభన్యూస్: ఓరుగల్లు నగరంలో సరికొత్త మోసం వెలుగుచూసింది. డబ్బుకు ఆశపడే వ్యాపారికి పెట్టిన పెట్టుబడికి రెట్టింపు మొత్తం ఇస్తామని ఆశ చూపి 5 కోట్ల రూపాయలకు టోకరా వేసిన నయా చీటింగ్ గుట్టును వరంగల్ పోలీసులు వెలుగులోకి తీసుకొచ్చారు. మట్వాడా ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి పత్రికలకు విడదల చేసిన ప్రకటన సారాంశం ఇలా ఉంది.. గత నెల 30న వరంగల్‌కు చెందిన ప్రముఖ వ్యాపారి ఎన్.పూర్ణచందర్ రావు ఇచ్చిన ఫిర్యాదు మేర కు మట్వాడా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మట్వాడా, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా ఓరుగల్లులో జరిగిన నయా చీటింగ్ వ్యవహారంపై లోతైన ఆపరేషన్ నిర్వహించారు.

ఈ ఇన్వెస్టిగేషన్‌లో హైదరాబాద్‌కు చెందిన కొంగర శ్రీకాంత్, సోషల్ వెల్ఫేర్ స్కూల్ లైబ్రేరియన్ ఉప్పునూతల విష్ణులను అరెస్టు చేసి రూ.8.5లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఆ ఇద్దరి నిందితులను కోర్టుకు రిమాండ్ చేశారు.

వరంగల్‌కు చెందిన ప్రముఖ వ్యాపారి పూర్ణ చందర్ రావుకు నాయుడు అనే వ్యక్తి వాట్సప్ కాల్ ద్వారా రూ.5 కోట్లు బదిలీ చేస్తే మీకు తిరిగి రూ.15 కోట్లు ఆర్టీజీఎస్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేస్తామని నమ్మించారు. పటేల్, ప్రజాపతి అనే ఇద్దరు వ్యక్తులు కంపెనీ డైరెక్టర్స్ అని నమ్మించి వారిచే వాట్సాప్ కాల్ ద్వారా మాట్లాడించాడు. రూ.5 కోట్లు హవాలా ద్వారా ఢిల్లీకి ట్రాన్స్‌ఫర్ చేశారు. ముందుగా చెప్పిన రీతిలో రూ.15 కోట్లు వాట్సప్‌లో ఫేక్ మెసేజ్ వచ్చే విధంగా ఏర్పాటు చేశారు. సదరు మెసేజీని వ్యాపారి పూర్ణచందర్ రావు చూసి విశ్వసించారు. తర్వాత వ్యాపారి పూర్ణచంద్రరావు తన బ్యాంకుకు వెళ్లి అకౌంట్‌లో చెక్ చేసు కోగా ఎలాంటి డబ్బులు అకౌంట్‌లో జమ కాలేదు. వెంటనే ఈ డీల్ కుదిర్చిన కొంగర శ్రీకాంత్ ద్వారా వారిని ఫోన్ కాల్ ద్వారా సంప్రదించారు. కానీ చీటర్స్ ఎంతకీ తగ్గకపోవ డంతో పోలీసు కంప్లైంట్ ఇస్తానని వ్యాపారి పూర్ణచందర్ రావు ఎదురు దాడికి దిగారు. దాంతో చీటింగ్ వ్యవహారం బయటపడుతుందని భావించి కోటి 27 లక్షల రూపాయలు తిరిగి వ్యాపారి పూర్ణచందర్‌రావుకు ఇచ్చారు.

ఇదే వ్యవహారంలో ముందు నుండి విష్ణు, శ్రీకాంత్‌లు ఇద్దరూ వ్యాపారి పూర్ణచందర్‌రావును హవాలా వ్యాపా రంలో పెట్టుబడి పెట్టమని ప్రోత్సహించారు. మిగతా మూడు కోట్ల 70 లక్షలు తిరిగి ఇప్పిసామని వారిద్దరే నమ్మించ సాగారు. అయినా పూర్ణచందర్ రావు వినకపోవ డంతో బెదిరించి దాదాపు 53 లక్షల రూపాయలు ఇద్దరూ కాజేశారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయడం తో రెగ్యులర్ తనిఖీలలో భాగంగా ములుగు రోడ్డు సెంటర్ వద్ద గురువారం విష్ణును కలవడానికి వచ్చిన కొంగర శ్రీకాంత్‌తో సహా ఇద్దరు కేటుగాళ్ళను పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు. నిందితులు హవాలా ద్వారా సేకరించిన డబ్బును క్రిప్టో కరెన్సీ, బిట్ కాయిన్స్ రూపం లోకి మార్చా మని, తమకు ఇంటర్నేషనల్ క్రిమినల్స్ అయిన చోటా షకీల్, దావూద్ ఇబ్రహీంలతో సత్సంబం ధాలున్నాయని వ్యాపారి పూర్ణచందర్ రావును బెదిరించా రు. ఈ మొత్తం బాగోతంపై మట్వాడా, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సమగ్ర విచారణ చేసి కేసును చేదించారు.

అపరిచితులను నమ్మకండి:ఇన్‌స్పెక్టర్ గోపి

సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌ల ద్వారా వచ్చే ఫేక్ మెసేజ్‌లను ప్రజలు నమ్మి మోసపోవద్దని మట్వాడా ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి సూచిం చారు. అపరిచితులను, దళారులను నమ్మి సైబర్ క్రిమినల్స్ భారిన పడవద్దని హితవు చెప్పారు. సునాయాసంగా డబ్బులు వస్తాయంటేనే అందులో మోసం, దగా ఉంటుందని గ్రహించాలన్నారు. అత్యాశ పడితే మోసపోవడం తథ్యమని హెచ్చరించారు. మోసగాళ్ళు వేసే ఎత్తులు, జిత్తుల్లో పడి ఉన్న సొమ్మును, సొత్తును గుల్ల చేసుకోవద్దని హిత వు చెప్పారు. తెలిసి తెలిసి మోసపోవద్దని మట్వాడా ఇన్‌స్పె క్టర్ తుమ్మ గోపి పేర్కొన్నారు. కేసును చేదించడంలో మట్వాడా, టాస్క్‌ఫోర్స్ పోలీసులు చూపిన చొరవను సీఐ గోపి అభినందించారు.

QUICKLY.

Forex reserves rise $3.66 b to $641.59 b

Mumbai: After three consecutive weeks of drop, the country's forex reserves increased by $3.668 billion to $641.59 billion for the week ended May 3, the RBI said on Friday. The overall kitty dropped $2.412 billion to $637.922 billion for the previous week ended April 26. Gold reserves decreased by $653 million to $54.88 billion during the week, it said. PTI

Lakshmi Kanth Rao appointed ED of RBI

Mumbai: The Reserve Bank of India has appointed R Lakshmi Kanth Rao as Executive Director with effect from May 10. Prior to being promoted as ED, Rao was serving as Chief General Manager-in-Charge in the Department of Regulation. As Executive Director, Rao will look after the Deposit Insurance and Credit Guarantee Corporation, Right to Information Act (FAA) and Department of Communication. OUR BUREAU

Russian oil discounts have halved to $3-6/barrel from $8-10 in FY24

CHALLENGES AHEAD. Softening discount threatens to inflate India's oil import bill in FY25

Rishi Ranjan Kala
New Delhi

Russian crude oil discounts have almost halved to $3-6 per barrel at present, from an average $8-10 during April 2023-March 2024, a development which threatens India's savings from discounted crude in its import bill during FY25.

For comparison, the world's third largest crude oil importer saved more than ₹1-lakh crore during FY23 and FY24 on its oil import bill due to Russian discounts.

"Discounts depend on consignment to consignment. Generally, we procure on spot basis, two months in advance. Last year, we used to get around $8-10 per barrel. Maybe now it will be around $3-4 or $3-6 per barrel range," Bharat Petroleum Corporation's (BPCL) senior management said in an investor call on Friday. Russia now accounts for more than one-third of India's total imports.

HIGHER IMPORT BILL

According to ICRA, India saved around $5.1 billion in FY23 and $7.9 billion in 11 months of FY24 on its oil import bill due to discounts on Russian cargoes. The total comes to $13 billion, or more than ₹1-lakh crore based on the exchange rate on Friday.

However, it also estimates that the extent of monthly discounts relative to price narrowed sharply over the fiscal, to around 8 per cent on an average in September-February FY24 from around 23 per cent in April-August FY24. Consequently, savings related to purchase of Russian crude are likely to have dipped to $2 billion in September-February FY24 from $5.8 billion in April-August FY24.

"With India's oil import dependency expected to remain high, if the discounts on purchases of Russian crude persist at the prevailing low levels, ICRA expects India's net oil import bill to widen to $101-104 billion in FY25 from $96.1 billion in FY24, assuming an average crude oil price of $85 per barrel in the fiscal. Additionally, any escalation in the Iran–Israel conflict and an associated rise in crude oil prices could impart an upward pressure on the value of net oil imports in the current fiscal year," it added.

SUPPLIES MODERATE

BPCL management said that Russian supplies have moderated, compared to FY24. The oil marketing company (OMC) imported around 36 million tonnes (mt) of crude oil in FY24, of which Russian cargoes accounted for 13 mt, which is the highest among the PSU OMCs. In FY25, the company expects Russian oil processing to be in the range of "at least" 25 per cent.

"In FY24, BPCL imported around 39 per cent of its total crude oil requirement from Russia. As of date, we foresee getting Russian supplies. But the only thing is that most Russian supplies are on spot basis and not term basis. If there are no new geopolitical tensions, no new issues, we are estimating supplies to continue at similar levels," the management said.

Going ahead, the Maharatna company remains "cautiously optimistic" and expects crude oil prices to remain in the range of $83-87 per barrel in the near future with geopolitical tensions and supply chain disruptions being potential hurdles.

On higher prices and margin impact, BPCL said, "Earlier also we said that as long as crude oil prices are hovering at $80-85 per barrel, we are comfortable even at these prices. The margins may squeeze for a short period of time, but as long as crude is at $80-85 we can reasonably generate marketing money."

MODERATING TREND

- Russian crude oil discounts have been moderating since last year
- For Indian refiners, the discount translates to a lower value due to higher freight costs, insurance and expenses related to third-party traders
- It costs around $7 per barrel to transport crude oil from Black sea ports to West India and $10 from Baltic sea ports
- India saved more than ₹1-lakh crore in FY23 and FY24 due to discounts by Russia

'Major PC, server companies to start production under PLI scheme this year'

Our Bureau
New Delhi

Majority of personal computer and server makers selected under the information technology (IT) hardware production-linked incentive (PLI) scheme are expected to start production this year, said a senior government official on Friday.

The government, in November 2023, had approved the application of 27 companies, including Dell, HP, Foxconn, Lenovo and Netweb Technologies, under the new PLI scheme for IT hardware.

"About 17 out of 27 PLI companies will start production this year. Around six-seven of them started production last year and two have plans to start production next year," S Krishnan, Secretary, Ministry of Electronics and IT (MeitY), said.

S Krishnan, Secretary, Ministry of Electronics and IT

Among the big names that have been granted approval under the IT hardware scheme are Flextronics, VVDN and Optiemus. Other applicants that have received the green signal include Padget Electronics, SOJO Manufacturing Services, Goodworth, Neolync, Syrma SGS, Mega Networks, Panache Digilife and ITI Ltd.

AI MISSION

On the India AI mission, Krishnan said domestic companies will get preference. The Cabinet on March 7 approved the India AI Mission with an outlay of ₹10,372 crore for five years to encourage AI development in the country.

The approved corpus will be used to build a high-end scalable AI ecosystem in public-private partnership mode.

The mission will be implemented through the IndiaAI Independent Business Division under Digital India Corporation.

Govt mulls tweak in interest rates to fund capital-intensive green steel projects

Abhishek Law
New Delhi

India is pressing ahead with initiatives to fund green steel projects, embracing hydrogen as the 'game-changing alternative' to traditional coal methods. Discussions are underway over proposals, including the potential for imposing lower interest rates specifically tailored for upcoming capital-intensive green steel ventures.

Green steel is characterised by its low carbon footprint.

A senior official, aware of discussions, said options like "tweaking" the existing financing rates by banks are under consideration too. For instance, if the interest rate is 10 per cent, for a green steel project, approved under various pre-determined parameters, it could slightly lower.

"Several Ministerial clearances are required, while financial institutions need to be brought on-board too if this proposal has to go through," the official said.

The establishment of a green steel project incorporating hydrogen technology is commonly perceived as double the expense of traditional steel plants. While the construction cost for a conventional steel plant with a capacity of one million tonnes

per annum is estimated at $1 million, the setup cost for a similar green steel plant ranges $2-2.5 million.

The Centre is also pushing for a consortium-based approach to set up steel projects that use green hydrogen.

It has been proposed that in case of projects which come through a consortium mode, or via industry associations (wherein multiple companies will have a common unit that will be used), funding or support could be as high as 70 per cent of the project cost (including preparation of DPR) if it gets requisite clearances.

EMISSIONS

India's steel sector accounts for 12 per cent of the country's greenhouse gas emissions. The emission intensity is 2.55 tonnes of CO2 per tonne of crude steel produced, higher than the global average of 1.9 tonnes.

The Steel Ministry has been allotted ₹455 crore as part of its share under the National Green Hydrogen Mission.

As per the initial scheme guidelines, notified in February, there will be a call for proposals (pilot projects) that will be issued by the Ministry of Steel through a yet-to-be-decided "scheme implementing agency", with funding available up to 2029-30.

The scheme would primarily fund capital equipment required for use of hydrogen in the iron & steel manufacturing process.

Three key areas have been identified for the pilot projects in the steel sector: the use of hydrogen in the Direct Reduced Iron-making (DRI) process, using hydrogen in blast furnaces, and gradually substituting fossil fuels with green hydrogen.

Funding approved shall not exceed 50 per cent of the total (project) cost, and primarily cover capital expenditure requirements (excluding land costs, and expenses relating to production of hydrogen).

THREE STAGES

Funds will be disbursed in three stages – award of letter of contract (20 per cent), completion of specific time-bound milestones (70 per cent) and final completion of project (remaining 10 per cent).

Failure to complete projects on time or diversion of funds will lead to refund of entire grant.

India-EU FTA talks, TTC tie-up hold lot of promise: Jaishankar

Amiti Sen
New Delhi

The India-EU Free Trade Agreement (FTA) negotiations and partnership in the Trade and Technology Council (TTC) hold a lot of promise and signify the growing intensity of economic exchange between the two, External Affairs Minister S Jaishankar said.

Speaking at the EU National Day celebrations in the national capital, he emphasised that India attaches a lot of importance to the India-Middle East-Europe Economic Corridor (IMEEC), agreed upon last year, and looks forward to taking it forward. The event was hosted by EU Ambassador to India Herve Delphin on Thursday.

"The European Union is our largest economic partner. But it is more than that. It is an entity with which we have a very deep relationship spanning many domains. And it is expressed not just in the relationship between New Delhi and Brussels but in the aggregate of different bilateral relationships, in the regional and sub regional formats in which we engage each other.

S Jaishankar

And in a range of institutions that we are are both members of and where we collaborate with each other," Jaishankar said.

In his speech, the European Union Ambassador said India is the country that has gained tremendous importance for the EU, and the partnership will deepen further.

"In this turbulent environment, there is one country, and one relationship that has gained tremendous importance for the EU, and it is India," Delphin said. Mentioning the partnership between India and the EU in the TTC, the minister pointed out that such partnership underlines the significance of not just the present relationship between the two but what portends for both.